# ప్రజాశక్తి

ఆదివారం 18 డిసెంబరు 2022 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

విజయవాడ ఐజిఎంసి స్టేడియంలో క్రీడా సంబరాలు దృశ్యాలు

గిరిజన నృత్యం చేస్తున్న కేంద్ర మంత్రి, ఎంపి తదితరులు

# ఘనంగా క్రీడా సంబరాలు ప్రారంభం

## ❁ఏకలవ్య ఆదర్శ పాఠశాలల గేమ్స్ మీట్ ❁ఆకట్టుకున్న నృత్యాలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** ఏకలవ్య ఆదర్శ పాఠశాలల మూడో జాతీయ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ శనివారం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎపి గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూట్స్ సొసైటీ నిర్వహిస్తున్న ఈస్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి రేణుక సింగ్ సరుత జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించేందుకు, క్రమశిక్షణకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర, అరకు ఎంపి మాధవి, పాలకొండ ఎంఎల్‌ఎ కళావతి, వివిధ పాఠశాలల డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈపోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారు వెయ్యి మందికిపైగా క్రీడాకారులు హాజరయ్యారు. పోటీల ప్రారంభం సందర్భంగా ఆయా రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టి పడేవిధంగా ప్రత్యేకంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీలు ఈనెల 22వ తేదీ వరకు విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాల, గుంటూరు వద్ద గల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతాయి.

# ఐదుకు చేరిన మరణాలు

## గల్లంతైన ముగ్గురు మృతదేహాలు లభ్యం

**ప్రజాశక్తి - పెనమలూరు, విజయవాడ అర్బన్ :** యనమలకుదురు సమీపంలో కృష్ణానదిలో శుక్రవారం గల్లంతయిన వారిలో మిగిలిన విద్యార్థుల ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైంది. విద్యార్థులు ఈత కొట్టేందుకు దిగిన ప్రదేశానికి కొద్దిదూరంలోనే శనివారం మృతదేహాలు లభ్యమయ్యాయి. ఐదుగురు విద్యార్థులు గల్లంతుకాగా, వీరిలో ఇద్దరు తోట కామేష్ (15), ఇనకోట్ల గుణశేఖర్ (మున్నా) (14) మృతదేహాలు శుక్రవారంనాడే వెలికితీసిన సంగతి తెలిసిందే. మిగిలిన మదాల బాలు (17), షేక్ బాజీ (15), దూదేకుల హుస్సేన్ (15) ఆచూకీ లభించకపోవడంతో శనివారం గజయీతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఈతకు దిగిన ప్రాంతంలోనే మిగిలిన ముగ్గురు మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతదేహాలను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. యువకులు ఈతకు దిగిన ప్రాంతం గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలోనిది కావడంతో పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేసి తాడేపల్లి పోలీసులకు అప్పగించారు. సాయంత్రం విద్యార్థుల అంత్యక్రియలు నిర్వహించారు.

**విద్యార్థుల మృతదేహాలను గాలించి వెలికి తీసిన మత్స్యకారులు**

కృష్ణానదిలో గల్లంతైన వారి మృతదేహాలను పటమట ప్రజా మత్స్యకార సహకార సంఘం ఇ-65కు చెందిన సొసైటీ అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ నడకుదిటి కాళితోపాటు నడకుదిటి శ్రీనివాస్, పీతా కొండలరావు, బొడ్డు మీరా సాహెబ్, భాస్కరరావు (తాడి) నాలుగు పడవల సాయంతో శుక్ర, శనివారాలు గాలించి వెలికితీశారు.

**సిపిఎం, కెవిపిఎస్ నేతల పరామర్శ**

కృష్ణా నదిలో ఈతకు దిగి ప్రమాదవశాత్తూ మరణించిన విద్యార్థులకు కుటుంబాలకు ప్రభుత్వం (మిగతా 6లో)

నది వద్ద మృత దేహాలను సందర్శించి తల్లిదండ్రులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు షేక్ ఖాసీం, యు.త్రిమూర్తులు; జిజిహెచ్‌లో మృతదేహాల తరలింపునకు సాయం అందిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు (అంతర్‌చిత్రంలో)

# కార్మికులకు అండగా సిఐటియు

గన్నవరంలో జాతీయ రహదారిని తోరణాలతో అలంకరించిన దృశ్యం; ప్రదర్శనకుసిద్ధంగా ఉంచిన భారీ జెండాలు

## నేటి నుండి కృష్ణాజిల్లా 11వ మహాసభ

### నేడు ప్రదర్శన, బహిరంగ సభ

ఈనెల 18, 19 తేదీల్లో గన్నవరంలో జరిగే సిఐటియు కృష్ణాజిల్లా 11వ మహాసభకు విస్తత ఏర్పాట్లు చేశారు. గన్నవరంలో జాతీయ రహదారిపై యాక్సిస్ బ్యాంకు సెంటర్ నుండి బస్టాండ్ వరకు తోరణాలతో అలంకరించారు. మహాసభ జరిగే ప్రాంగణం వద్ద బ్యానర్లు, తోరణాలు కట్టారు. కష్ణాజిల్లా నలుమూల నుండి ప్రతినిధులతో పాటు కార్మికులు వేలాదిగా తరలిరానున్నారు. 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరంలో భారీ ప్రదర్శన జరుగుతుంది. ఆర్‌టిసి బస్టాండ్ నుంచి ప్రారంభమయ్యే ప్రదర్శన జాతీయ రహదారి మీదుగా ఆగిరిపల్లి రోడ్డు నుంచి సుందరయ్య పార్క్ వరకు సాగుతుంది. అనంతరం అక్కడ బహిరంగ సభ జరుగుతుంది. సిఐటియు మండల కార్యదర్శి కల్లం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ సభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపరాణి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చౌటపల్లి రవి, మాదల వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పిల్లి మహేష్, శ్రామిక మహిళా జిల్లాకన్వీనర్ ధనశ్రీ, ఉంగుటూరు, బాపులపాడు మండలాల కార్యదర్శులు కె.రామరాజు, నల్లి ఆంజనేయులు, మాజీ ఎంఎల్‌సి బొడ్డు నాగేశ్వరరావు తదితరులు పాల్గొంటారు. బహిరంగ సభ, మహాసభలో పాల్గొనేందుకు వచ్చే వారికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు.

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, గన్నవరం**

ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు కార్మికుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. కార్మికుల కనీస హక్కులు, సంక్షేమం హరించుకు పోతున్నాయి. పెరిగిన నిత్యావసరాల ధరలు కార్మికుల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సంఘటిత, అసంఘటితరంగ కార్మికులకు సిఐటియు అండగా నిలుస్తోంది. వారి సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి సిఐటియు విస్తృత పోరాటాలు నిర్వహిస్తోంది.

కృష్ణాజిల్లాలోని కానూరు, వీరపనేనిగూడెం, సూరంపల్లి, మల్లవల్లి, రోల్డ్‌గోల్డ్ క్లస్టర్లలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వీరికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పారిశ్రమల వద్ద గేట్‌మీటింగ్‌లు ఏర్పాటు చేసింది. గోద్రేజ్ ఆగ్రోవెట్, సుధీర్ టింబర్ డిపో, మరికొన్ని పరిశ్రమల్లో సిఐటియు ఆధ్వర్యంలో వేతన పెంపు ఒప్పందాలు జరిగాయి. కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ సదుపాయాలు కల్పించాలని ఆందోళనలు నిర్వహించింది. పారిశ్రామిక క్లస్టర్లలో తనిఖీలు తగ్గిపోవడంతో పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు అడుగంటాయి. సూరంపల్లి క్లస్టర్‌లోని పరిశ్రమలో మహిళ చేతివేళ్లు మిషన్‌లో పడి తెగిపోయాయి. ఈఘటనలో పరిశ్రమ యాజమాన్యం ఆ మహిళను ఆసుపత్రిలో చేర్చడంతోనే సరిపెట్టింది. అయితే సిఐటియు...కార్మికులను ఐక్యం చేసి పోరాడిన ఫలితంగా యాజమాన్యం బాధిత మహిళకు పరిహారం ఇచ్చింది. పెడన మున్సిపాల్టీలో శ్రామిక మహిళపైన, పెనమలూరులో వివోఎలను అధికారులు లైంగిక వేధింపులకు గురి చేసిన ఘటనలో సిఐటియు ఆ మహిళలకు అండగా నిలిచింది. యూనియన్ పోరాటాల ఫలితంగా మహిళలకు రక్షణ లభించింది. కార్మిక చట్టాలను కుదిస్తూ తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లు, మూడు వ్యవసాయ నల్లచట్టాలను రుద్దు చేయాలని, విద్యుత్ ప్రయివేటీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వరంగంలోనే కొనసాగించాలని, రాష్ట్ర విభజన హామీలు అమలు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని జరిగిన సమ్మెలు, ఆందోళనల్లో జిల్లాలో వేలాది మంది కార్మికులను సిఐటియు భాగస్వాములను చేసింది. (మిగతా 6లో)

## వీరులపాడులో కొనసాగుతున్న దీక్ష

**ప్రజాశక్తి-వీరులపాడు:** వీరులపాడు మండల కేంద్రాన్ని జుజ్జూరు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన దీక్ష రెండో రోజూ శనివారం కొసాగింది. దీక్షలో వట్టికొండ పార్ధసారథి, దేవభక్తి రామ్మోహనరావు, మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, షేక్ దాదాసాహెబ్ కూర్చున్నారు. దీక్షకు సత్యనారాయణ, సాధ కృష్ణారెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, వాసిరెడ్డి రాధాకృష్ణ, ఖనమాల సురేషు, చావా శివాజీ సంఘీభావం తెలిపారు. మండల కేంద్రాన్ని మారుస్తూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## రేపు పంచాయతీ భవనం ప్రారంభం

**ప్రజాశక్తి-వీరులపాడు:** మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఈ నెల 19వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభిస్తారని సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి తెలిపారు. అదేరోజు రాధారంగా మిత్రమండలి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ కష్ణ దేవరాయలు, వంగవీటి మోహన్‌రంగా విగ్రహాలను ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

## 21న వాహనాల వేలం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** 2017-22 సంవత్సరాలకు సంబంధించి వివిధ కేసులలో పట్టుబడ్డ 90 వాహనాలకు జగ్గయ్యపేట పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో ఈ నెల 21 ఉదయం పది గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ జి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన తెలిపారు. పట్టుబడ్డ వాహనాల్లో టాటా ఏసీ, 8 ఆటోలు, 81 ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాలకు 94409 02461 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

**ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల కేంద్రం శివారు గ్రామం రాఘవాపురంకు చెందిన ఉయ్యూరు నర్సింహారెడ్డికి చెందిన చూడి ఆవు విద్యుత్ షాక్‌కు గురై శనివారం మృతిచెందింది. మేత మేస్తూ ఉండగా సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే ఆవు మరణించింది. అధికారులు తగిన న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

## రోడ్డుకు శంకుస్థాపన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని గాలి మిషన్ రోడ్డు నుంచి డ్వాక్రా బజార్ కాంప్లెక్స్ రోడ్డు నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. కీలకమైన ఈ రోడ్డును నిర్మించాలని కౌన్సిలర్ రామలక్ష్మి మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రను కోరారు. రోడ్డు ప్రాధాన్యతను గుర్తించి మరో కౌన్సిలర్ సామినేని కృష్ణప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ ఖాన్ మద్దతు ఇవ్వటంతో పాత రోడ్డు వెడల్పులోనే కొత్త రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. టిడిపి అధికారంలో లేకపోయినా రోడ్డుకు నిధులు సాధించడానికి రామలక్ష్మి చేసిన కృషిని ప్రజలు అభినందిస్తున్నారు.

## తిరుమలగిరిలో గిరి ప్రదక్షిణ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కొండ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని యాత్రికులు నిర్వహించారు. ధనుర్మాసం శనివారం సందర్భంగా వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ప్రతినిధులు, ఆర్యవైశ్యులు పాదయాత్రగా కొండపై కొలువై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయ కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చిన్నం సీతారామకృష్ణప్రసాద్, మహంకాళి జయప్రకాష్, నూకల బాలకృష్ణ, కొత్త కృష్ణారావు, అల్లి రవిచంద్, ఎర్నాకుల శ్రీధర్, నోముల కృష్ణ పాల్గొన్నారు.

# సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడాలి

- ఎపిఆర్‌పిఎ సదస్సులో వక్తలు
- ఘనంగా ఆలిండియా పెన్షనర్స్ డే

**ప్రజాశక్తి-విజయవాడ:** ప్రపంచ బ్యాంక్ పెన్షన్ సంస్కరణలకు వ్యతిరేకంగా అన్ని రంగాల్లోని పెన్షనర్స్ సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పోరాడాలని ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎ శాస్త్రి పిలుపునిచ్చారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో ఆల్ ఇండియా పెన్షనర్స్ డే సందర్భంగా సదస్సు జరిగింది. దీనికి ఎపిఆర్‌పిఎ కృష్ణాజిల్లా అధ్యక్షులు కె జీవరత్నం అధ్యక్షత వహించారు. కార్యక్రమానుద్దేశించి శాస్త్రి మాట్లాడుతూ...పెన్షన్‌దారుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెన్షనర్స్‌కు తీవ్ర ద్రోహం చేస్తుందని అన్నారు. ఈపిఎఫ్-95 పెన్షన్‌దారులకు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ కమిటీ కనీస పెన్షన్ రూ.3 వేలతో పాటు అదనంగా డిఎ కూడా ఇవ్వాలని చెప్పినప్పటికీ దానిని ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. ప్రస్తుత ధరల ప్రకారం కనీసం రూ.9 వేలు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఇటీవల సుప్రీంకోర్టు హయ్యర్ పెన్షన్‌పై ఇచ్చిన తీర్పు ద్వంద్వ ప్రమాణాలతో కూడుకున్నదని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, పెన్షనర్స్ పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పెన్షనర్లు తలుచుకుంటే ప్రభుత్వాలు తలకిందులవుతాయని హెచ్చరించారు. పెన్షనర్స్‌కు ఇచ్చే పెన్షన్‌ను తగ్గించాలని ప్రపంచబ్యాంక్ సంస్కరణలు తెలుపుతున్నాయని, వీటిని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వరంగాలను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న కేంద్రంలోని మోడీ, చివరకు పెన్షనర్లను కూడా వదలడం లేదని అన్నారు. జీవితాంతం శ్రమించి, ఈ దేశ సంపద అభివృద్ధిలో ప్రధాన పాత్రదారులయిన పెన్షనర్లకు బిజెపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా పెన్షనర్లు పోరాడాలని, దీనికి సిఐటియు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్‌పిఎ జిల్లా నాయకులు ఎంఎన్ పాత్రుడు, బిఎస్ఎన్ఎల్ నాయకులు కెఎస్ఎస్‌సి బోస్, నాయకులు టి ప్రభుదాస్, సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎంవి సుధాకర్, ఎం రామయ్య, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని ధరణికోట పెన్షనర్స్ భవనంలో శనివారం ఎపి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, రిటైర్డ్ తహసీల్దార్‌లు భోజరాజు, ప్రసాద్ హాజరై కేలండర్ ఆవిష్కరించారు. 70 సంవత్సరాలు నిండిన 104 మంది సభ్యులకు వారి కుటుంబాల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ ప్రపుల్లకుమార్, బ్యాంకు మేనేజర్స్ జ్యోతి స్వరూప్, గోపీసాగర్, రాజు, ధరణికోట వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తిరువూరు:** బాపూజీ పెన్షనర్స్ హోమ్‌లో పెన్షనర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాలకు చెందిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎండి.కమురుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రి

# దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి-నందిగామ:** మండలంలోని రాఘవాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ మేరమ్మ యాడి దేవాలయ నిర్మాణ పనులకు శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండా ప్రజలు ఎంతగానో ఆరాధించే శ్రీ మేరమ్మ యాడి దేవాలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ మేరమ్మ యాడి దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు నునావత్ స్వామినాయక్, గ్రామ సర్పంచ్ పెసరమల్లి సురేష్, ఎంపీటీసీ పెసరమల్లి రమాదేవి, నాయకులు పెసరమల్లి స్టాలిన్, చంద్రశేఖర్, మండల కన్వీనర్ శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-నందిగామ:** అనంతపురంలో జరగనున్న సిఐటియు రాష్ట్ర 14వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సంతర్భంగా మహాసభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కే గోపాల్, మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు సలికేట్ నరేష్, పి.మాణిక్యం, ఆకుల బేబీ రుతున్న, పిచ్చయ్య, నతానేలు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## 19వ వార్డులో కమిషనర్ పర్యటన

**ప్రజాశక్తి-నందిగామ:** పట్టణ పరిధిలోని 19వ వార్డు అనాసాగరం డివిఆర్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం పర్యటించారు. వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం పరిశీలించారు. వార్డులోని వీధులలో తిరుగుతూ మంచినీటి సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా క్లోరినేషన్ టెస్ట్ నిర్వహించి సంతప్తి వ్యక్తం చేశారు. నిబంధనల మేరకు వాటర్ లో క్లోరినేషన్ టెస్ట్ లు విధిగా నిర్వహించాలని షెడ్యూల్ ప్రకారం నీటి సరఫరా విడుదల చేయాలని ఆదేశించారు. వార్డులోని ఒక ఇంటి వద్ద స్వయముగా క్లోరినేషన్ టెస్ట్ చేశారు. దోమల నివారణ కొరకు జరుగుచున్న దోమల మందు పిచికారిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మందా మరియమ్మ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ తొలగించాలని సిపిఎం వినతి

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని షేర్ మహమ్మద్‌పేట రామచంద్రపేట రోడ్డులోని గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించాలని కోరుతూ శనివారం షేర్‌మహమ్మద్‌పేట గ్రామానికి వచ్చిన డ్రామా పీడీ జె.సునీతకు సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీ నుండి వచ్చే కాలుష్యం వల్ల మూడు గ్రామాలు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫ్యాక్టరీకి అతి సమీపంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో 450 మంది విద్యార్థులు ఇటీవల అస్వస్థతకు గురయ్యారన్నారు. ఫ్యాక్టరీ సమీపంలోని పంట పొలాలకు కూలీలు సైతం పనులకు వెళ్లే పరిస్థితిలేదన్నారు. భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతున్నాయని తెలిపారు. తక్షణమే గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, షేక్ గౌస్‌మియా, ఎస్.రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబిటస్ వార్షికోత్సవం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** నగరంలోని గుణదల ఇన్నర్ రింగ్ రోడ్డు వద్ద గల అంబిటస్ వరల్డ్ స్కూల్ నాల్గో వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిధిగా ప్రముఖ విద్యావేత్త, శారద విద్యాసంస్థల అధినేత్రి డాక్టర్ వై.శారదాదేవి, విశిష్ట అతిధిగా మాజీ ఐఎఎస్ అధికారి బి.లక్ష్మీకాంతం పాఠశాల, యాజమాన్యం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఉపాధ్యాయులు మెకానికల్‌గా కాకుండా విద్యార్థులను వారి అభిరుచులకు తగ్గట్టుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యా అనేది ప్రతి మానవుడిలో అంతర్లీనమై ఉంటుందన్నారు. ఏ విద్య అయినా సాధన చేయటం ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్, చైర్మన్ నరేంద్ర ఈడ్పుగంటి, కరస్పాండంట్ డైరెక్టర్ వంశీ దొప్పలపూడి, డైరెక్టర్ మానస ఈడ్పుగంటి పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఆటల పోటీలు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్లో జరుగుతున్న ఆటల పోటీలు రెండో రోజు శనివారం అత్యంత ఉత్సాహంగా జరుగుతున్నాయి. పోటీలను కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, స్కూల్ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ తన్నీరు నాగేశ్వరరావు, స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి పర్యవేక్షించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం చదువుతో ఒత్తిడిలో ఉండే విద్యార్థులకు ఈ ఆటలు మానసిక ఉల్లాసం ఇవ్వటంతో పాటు శారీరక ధారుఢ్యాన్ని ఇస్తాయని, నాయకత్వ లక్షణాలు పెంచుతాయని అన్నారు. విజేతలకు రిపబ్లిక్ డే రోజున బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలి

**ప్రజాశక్తి-గన్నవరం :** రిటర్డ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు 1వ తేదీన జీతాలు చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆవుటపల్లి మోహనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బుద్దవరం రోడ్డు లో ని రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో పెన్షన్ డే సందర్భంగా ఆవుటపల్లి మోహనరావు అధ్యక్షతన పెన్షనర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షులు పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ కేంద్ర రాష్ట ప్రభుత్వాల విధానాల వల్ల రిటర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పెన్షనరుకు 2018 నుండి చెలించాల్సిన డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, 11వ పిఆర్‌సి బకాయిలు వెంటనే చెల్లించాలి, సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునఃరదించాలి అని డిమెండ్ చేశారు. రిటర్డ్ ఉద్యోగులకు మట్టి ఖర్చు చెలించాలని, జిపివైఫ్ సరాండ్ర లివ్ లు బకాయిలు వెంటనే చెలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. అందే లక్ష్మీ విజయకుమారి, అట్లూరి రాజజేశ్వరి, వల్లూరిపల్లి కష్ణ కుమారి, ఉప్పులురి కానక బసవ పూర్ణమ్మ,పాలడుగు వెంకటేశ్వరవు, కొత్తపల్లి బేబీ సరోజినిలకు 75 సంవత్సరాలు నిండిన వారికి సన్మానించారు. తొలుత పెన్షనర్ల హక్కుల కోసం పోరాటం చేసిన డీఎస్ నకరా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో పి జయరాజు,ఎస్ టి ఓ నాగరాజు,వికె ఆర్ కాలేజ్ అధ్యాపకులు జి వెంకట్రావు, ప్రభాకర్ చౌదరి,

కార్యదర్శి షేక్ అదం వల్లి సాహెబ్, రిటర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరం ప్రారంభం

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక గుడివాడ అఫీసర్స్ క్లబ్‌లో జెసిస్ సభ్యులు యేలేశ్వరపు భాస్కర్ ప్రథమ వర్థంతి సందర్భంగా శనివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిపుణులైన వైద్యులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమలో జెసిస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక లయన్స్ సేవా భవనంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. 12 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో పదిమందికి ఆపరేషన్ చేయవలసి ఉండగా వారికి వచ్చే మంగళ వారం బొమ్ములూరు కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఫణి గోపాల్, జంగం మోహన్ రావు, సురపనేని పరంధామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-కోడూరు :** స్వయం సహాయక సంఘానికి వీవోఏ విధులు నిర్వహిస్తూ ఇటీవల మతి చెందిన వేణుగోపాలపురం గ్రామానికి చెందిన వీవోఏ పీత నాంచారమ్మకు తోటి వివోఏలు, వెలుగు సిబ్బంది ఆర్థిక సహాయం అందించారు. నాంచారమ్మ ఇటీవల వరి కోత కోస్తూ గుండెపోటు రావడంతో పంట పొలంలోనే మతి చెందింది. దీంతో తోటి వివోఏలు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. వివోఏలు అంతా కలిసి స్వచ్ఛందంగా 43 వేల నగదును సమకూర్చి శనివారం నాంచారమ్మ కుటుంబ సభ్యులకు అందించారు.

సాయం అందిస్తున్న దృశ్యం

# మైనారిటీల హక్కులపై అవగాహన

**ప్రజాశక్తి-గన్నవరం**

మండల లీగల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో గన్నవరం గ్రామం ఇస్లాంపేట లోని షాధీఖానా లో గన్నవరం బార్ అసోసియేషన్ అధ్యక్షలు అమర్తల సోమేశ్వర రావు అధ్యక్షతన మైనారిటీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన గన్నవరం సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి మైనారిటీ వర్గాలకు రాజ్యాగం కల్పుంచిన రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించారు. గన్నవరం న్యాయ వాదులు వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు శారద, సెక్రటరీ ప్రకాష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దాసరి భాగ్య లక్ష్మి, సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి జయలక్ష్మి

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సదస్సు

**ప్రజాశక్తి - పెనమలూరు**

పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను విద్యార్థులకు అందించాలని పీవీపీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపల్ కె. శివాజి బాబు అన్నారు. శనివారం కళాశాలలో పూర్వ విద్యార్థుల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు కళాశాలకు అందించాలన్నారు. తాము నేర్చుకున్న జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని జూనియర్లకు అందించాలన్నారు. ఆధునిక కాలంలో ఇండస్ట్రీ, ఇనిస్టిట్యూట్ కమ్యూనికేషన్ చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో పూర్వ కళాశాల ఉపాధ్యాయ ప్రతినిధి బి. బద్దూ నాయక్, విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కె. సత్యేంద్ర, ఉపాధ్యక్షుడు ఎ. మన్మోహన్, కార్యదర్శి జె.వి. రాజు సురేష్, కోశాధికారి వి. రత్న కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌలు రైతు భరోసా యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదివారం సత్తెనపల్లిలో పర్యటించనున్న నేపథ్యంలో మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో కౌలు రైతు భరోసాయాత్ర గోడపత్రికలను జనసేన పార్టీ ఉమ్మడి కష్ణ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి బండి రామకష్ణ శనివారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌలు రైతులసంక్షేమానికి పవన్ కళ్యాణ్ చేస్తున్న కషి అభినందనీయమని అన్నారు. గతంలో 30 కోట్ల రూపాయలు తన కష్టార్జితాన్ని మతి చెందిన కౌలు రైతు కుటుంబ సభ్యులకు పవన్ కళ్యాణ్ అందజేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఉరిమి సర్పంచ్ రమేష్, డివిజన్ ఇన్చార్జిలు కర్రీ మహేష్, మణి బాబు, పినిశెట్టి వేణు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కోడూరు :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రైతుల పాలిట ఆపద్బాంధవుడుగా ఉన్నారని కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పేర్కొన్నారు. శనివారం కోడూరు మండల జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కోడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేల మంది కౌలు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ తను సినిమాలో నటించడం ద్వారా వచ్చిన డబ్బును కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవడానికి కోసం కేటాయిస్తున్నారని అన్నారు. ఆదివారం పల్నాడు పరిధిలోని సత్తెనపల్లిలో జరిగే కౌలు రైతు భరోసా యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఉల్లి శేషగిరి ఉమ్మడి కష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత , మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు , జరుగు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌పి కార్యాలయం ఎదుట మహిళా కానిస్టేబుల్ బైఠాయింపు

**ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ :** పోస్టింగ్ ఇవ్వటంలో జాప్యం జరుగుతుండటంతో ఓ మహిళా కానిస్టేబుల్ జిల్లా ఎస్పి కార్యాలయం ఎదుట బైఠాయించింది. సెలవుపై వెళ్లిన నేపథ్యంలో తనను అర్ పేట పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరిగి విధులకు అనుమతించటం లేదంటూ ఆవేదనతో ఈ చర్యకు పాల్పడింది. సెలవుపై వెళ్లిన మహిళా కానిస్టేబులుకు మెమో జారీ అయినట్లు తెలుస్తోంది. వెంటనే జోక్యం చేసుకున్న కార్యాలయం పోలీసు సిబ్బంది వెంటనే ఆమెను లోనికి అనుమతించారు.

మాట్లాడుతున్న సిఐ సత్యనారాయణ

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : సిఐ

**ప్రజాశక్తి-గన్నవరం :** సైబర్ నేరాలు మాదకద్రవ్యాల వాడకంపై అవగాహన కార్యక్రమం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లనపల్లి లో జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు సామాజిక మాధ్యమాల వినియోగం పెరిగిందన్నారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం లోను విద్యార్థులు భాగస్వాములు అవుతున్న పరిస్థితి ఉందన్నారు.డ్రైవింగ్ లైసెన్సు లైసెన్సులేని వారు వాహనాలు నడపడం నేరమన్నారు. దిశా చట్టం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వివిధ చట్టాలపై అవగాహన గన్నవరం పోలీసు బందం చే కలసి కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొడ్డు ప్రసాద్ కమిటీ సభ్యులు, గొల్లనపల్లి సచివాలయ మహిళా పోలీస్ విజయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శక్తి పొదుపు వారోత్సవాలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో శక్తి పొదుపు( ఎనర్జీ కన్సర్వేషన్) వారోత్సవాల్లో భాగంగా 'శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడం' అనే అంశంపై హండ్స్ ఆన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నుల కొద్ది సిద్ధాంతాల కన్నా అవున్సఆచరణ మిన్న అన్న సూక్తి మరువకుండా ఈ కార్యక్రమంలో భాగంగా శక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ఎలా అనే విషయాన్ని ప్రోజెక్ట్ లా ద్వారా వివరించారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి బి సంధ్య భౌతిక శాస్త్ర అధ్యాపకులు జ్యోతిర్మయి ఫైనల్ బి ఎస్ సి విద్యార్థులు విద్యార్థినులు అందరి చేత ప్రాజెక్టులు చేయించారు. ఇందులో చల్లపల్లి వివేకానంద కళాశాల విద్యార్థులు 12 మంది అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 21 మంది పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె వి శాంతకుమారి ప్రాజెక్టులను సందర్శించి ఫిజిక్స్ విభాగం అధ్యాపకులను కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఫిజిక్స్ క్లబ్ సభ్యులను అభినందించారు

## తీరిన రహదారి కష్టాలు

**ప్రజాశక్తి-ఘంటసాల :** కొడాలి-శ్రీకాకుళం అడ్డరోడ్డులో తెలుగు రావుపాలెం నుంచి సూరపనేనివారిపాలెం వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నస్థితికి చేరి వాహనదారులు, ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ప్రధాన మంత్రి గ్రామ యోజన పథకం కింద రూ.17 లక్షలు, ఎంపిటిసి నిధులు రూ.2.50 లక్షలు మంజూరు కావటంతో సిసి రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. సీసీ రహదారి నిర్మాణం పూర్తి కావటంతో శనివారం ఎంపీడీవో కె.వి.సుబ్బారావు రహదారిని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, పిఆర్ ఏఈ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ అత్తలూరి శ్రీనివాసరావు, వసంతరావు పాల్గొన్నారు.

# భవిష్యత్తు పోరాటాలకు దిశానిర్దేశం

## ఉత్సాహంగా సాగిన సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ

**ప్రజాశక్తి-విజయవాడ**

భవిష్యత్ పోరాటాలకు సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా 11వ మహాసభ దిశానిర్దేశం చేసింది. వన్‌టౌన్‌లోని శ్రీ లక్ష్మీ నగర్ (మాడపాట క్లబ్)లో గురు, శుక్రవారాల్లో జరిగిన ఈ మహాసభకు జిల్లా వ్యాప్తంగా 217 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ఉద్యోగ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల విధానాల దుష్పరిణామాలు, వాటిని తిప్పికొట్టడానికి అనుసరించాల్సిన పోరాట రూపాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి 34 భవిష్యత్ కర్తవ్యాలను మహాసభ రూపొందించింది. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు, ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మహాసభ పరిశీలకులుగా వ్యవహరించారు. సిఐటియు ఉద్యమ పరిస్థితి, దాని విస్తరణకు తీసుకోవాల్సిన కర్తవ్యాలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు తదితర అంశాలపై ప్రతినిధులకు కర్తవ్య బోధ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ప్రవేశపెట్టిన గత కార్యక్రమాల నివేదికపై 40 మందికి పైగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత జిల్లా ఉద్యమ తీరు, ఎక్కడెక్కడ మెరిట్స్, డీ మెరిట్స్ ఉన్నాయో, జిల్లా కమిటీ, మండల కమిటీల ఫంక్షనింగ్ తీరు తదితర అంశాలపై తన అనుభవాలను జోడించి, ప్రతినిధుల నుంచి వచ్చిన సందేహాలు, సూచనలకు శ్రీనివాస్ సమాధానమిచ్చారు. అనంతరం ప్రసవేశపెట్టిన కార్యదర్శి నివేదికను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం రెండు రోజుల పాటు ఎంతో క్రమశిక్షణగా మహాసభ జరిగింది.

మహాసభకు ముందు గురువారం ఉదయం భారీ ర్యాలీ, బహిరంగ సభలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సభలో ముఖ్య నేతలిచ్చిన సందేశాలు కార్మికవర్గాన్ని ఆలోచింప జేయడంతో పాటు కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న విధానాలు- కార్మికులపై వాటి ప్రభావాన్ని నేతలు బట్టబయలు చేశారు. రానున్న కాలంలో ఫలితం వచ్చేంత వరకు సమరశీల ఐక్య ఉద్యమాలను నిర్వహించాలని, మండల స్థాయితో పాటు గ్రామ, వార్డు స్థాయిల్లో కూడా ఆయా రంగాల్లోని ఉద్యోగ, కార్మికుల సమస్యలపై పోరాడాలని మహాసభ ప్రధానంగా పిలుపునిచ్చింది. ఆయా రంగాల్లో పెద్ద సంఖ్యలో ఉన్న స్కీమ్ వర్కర్లపై పని భారం, వేధింపులపై పోరాడాలని, అలాగే ముఠా కార్మికుల వేతనాలు, సదుపాయాల ఏర్పాటు అంశాల్లో వ్యాపారులు సాంప్రదాయాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న వాటిపై ఉద్యమించాలని మహాసభ పిలుపునిచ్చింది. బిల్డింగ్ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు పరచడంతో పాటు వారికి వెల్ఫేర్‌ఫండ్‌ను ప్రభుత్వం తిరిగి చెల్లించాలని, ఇసుక సమస్య, అలాగే విజయవాడ సిటీతో పాటు రూరల్ ఏరియాల్లో కూడా పది వేలకు పైగా తిరుగుతున్న సిఎన్‌జి గ్యాస్ ఆటోలకు క్లీనింగ్ యూనిట్‌ను విజయవాడలో ఏర్పాటు చేయాలని, రైల్వే కాంట్రాక్ట్ కార్మికులపై వేధింపులు ఆపాలని మహాసభ డిమాండ్ చేసింది.

బహిరంగ సభలో అభివాదం చేస్తున్న సిఐటియు నాయకులు (ఫైల్)

## విజయవాడలో 'బి2బి' జ్యూయలరీ ఫెయిర్

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** వ్యాపారస్థుల అభివృద్ధితో పాటు, వినియోగదారులకు నాణ్యతతో కూడిన వస్తువులను అందించాలనే ప్రధాన ఉద్దేశంతో బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ బి2బి ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు ఎపి బులియన్ గోల్డ్ అండ్ సిల్వర్, డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయకుమార్ అన్నారు. లబ్బీపేటలోని ఎస్.ఎస్. కన్వెన్షన్ హాల్ నందు ఎపి బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యునైటెడ్ ఎగ్జిబిషన్స్ సహఖారంతో అతిపెద్ద బి2బి జ్యూయలరీ ఎగ్జిబిషన్ శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటి వరకు వ్యాపార నిర్వహణ కోసం మన రాష్ట్రానికి చెందిన బంగారు వ్యాపారస్తులు దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లి ఆర్డర్ ఇచ్చి డిజైన్లను తెచ్చుకునేవారన్నారు. అయితే దేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థల నిర్వాహకులు అందరూ ఒకేచోట స్టాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ఇక్కడి వ్యాపారస్తులకు ఎంతగానో సహాయపడుతుందన్నారు. ఈ ఉద్దేశంతోనే ఈ నెల 17, 18 తేదీలలో జ్యూయలరీ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో 180 స్టాల్స్ పాల్గొన్నాయని తెలిపారు. మన వ్యాపారస్తులు సూదూర ప్రాంతాలకు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఇక్కడే నగరలను కొనుగోలు చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. ఈ ప్రదర్శన ద్వారా నగర వ్యాపారానికి విజయవాడ దేశ వ్యాప్తంగా ముఖ్య కేంద్రంగా ఉండబోతుందన్నారు. ఈప్రాంతంలోని బంగారు నగర వ్యాపారస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ చీఫ్ స్టేట్ ఆర్గనైజర్ శాంతిలాల్ జైన్, జనరల్ సెక్రటరీ బొమ్మిశెట్టి శంకరరావు, ట్రెజరర్ సేఠ్ అనిల్ కుమార్, యునైటెడ్ ఎగ్జిబిషన్స్ డైరెక్టర్ వి.కె. మనోజ్ పాల్గొన్నారు.

## పిఎంజెలో వివాహ ఆభరణాల ప్రదర్శన

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** మొగల్‌రాజపురంలోని పిఎంజి జ్యూవెల్స్ షోరూమ్‌లో వివాహ ఆభరణాల ప్రదర్శనను శనివారం ఉదయం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనూరాధ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివాహాది శుభ కార్యాలు సందర్భంగా నగరంలోని పిఎంజె జ్యూయలరీ షోరూమ్‌లో ప్రత్యేకంగా వివాహ ఆభరణాల ప్రదర్శనను ఏర్పాటు చేశారని నగర వాసులు ముఖ్యంగా మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. షోరూమ్ విజయవాడ సెంటర్ డైరెక్టర్ రామకృష్ణ విఠాల మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఈ నెల 24వ తేదీ వరకు ఉంటుందన్నారు. హ్యాండ్‌క్రాఫ్ట్స్ క్రియేషన్స్‌తో ప్రత్యేకంగా ఈఆభరణాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. వివాహ ఆభరణాలతో పాటు డైలీవేర్, ఫెస్టివ్ క్రియేషన్స్, ఆఫీస్ వేర్, పార్టీ ఆభరణాలు, రెగ్యులర్ వేర్ డిజైన్‌లు ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో నగరానికి చెందిన ప్రముఖులు సమనా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంపై మెడిక్స్ అవగాహనా కార్యక్రమాలు

**ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ:** ప్రముఖ హెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీ మెడిక్స్ వినియోగదారులకు ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంస్థ రీజనల్ ప్రతినిధి కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా వినియోగదారులకు సేవలను అందించేందుకుగాను 300 మంది ఫిజీషియన్లతో పాటు పెద్ద స్థాయిలో స్పెషలిస్టు వైద్యులతో ఈఅవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం కొన్ని ప్రాంతాలలో ఆదిత్య బతిర్లా ఎడ్యుకేషన్ ట్రస్టు సహకారంతో నిర్వహిస్తుందన్నారు. ఆరోగ్య రంగంలో వస్తున్న మార్పులకు ఎప్పటికపుడు ప్రజలకు అందచేయడంలో మెడిక్స్ ముందుంటుందని తెలిపారు ఇందులో భాగంగానే నగరంతో పాటు వివిధ ప్రముఖ ప్రాంతాలలో ఆరోగ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఉపకార వేతనంలో నగర విద్యార్థుల రికార్డు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** నగరానికి చెందిన ఇన్విక్ట కెరీర్ కన్సల్టెన్సీ విద్యార్థులు అమెరికాలోని డ్రెక్సల్ విశ్వవిద్యాలయంలో అత్యధిక ఉపకార వేతనం పొంది రికార్డు సృష్టించారని సంస్థ సీఈవో జె.వి.మూర్తి తెలిపారు. నగరంలోని గాయత్రి నగర్‌లోని సంస్థ కార్యాలయంలో శనివారంఉపకార వేతనాలు పొందిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు అమెరికాలోని డ్రెక్సల్ విశ్వవిద్యాలయంలో బి.టెక్, బిఎ కోర్సులలో రూ.1.50 కోట్ల ఉపకార వేతనం అందుకుంటున్నారని తెలిపారు. యుక్త టాటా కోగంటి కోటి మూడు లక్షలు, అక్షర వేమూరి కోటి ఇరవై ఐదు లక్షలు, జోషికా చల్లా కోటి యాభైలక్షలు ఉపకార వేతనం సాధించారని తెలిపారు. వీరిని తమ సంస్థ ద్వారా శాట్, ఐలెట్స్ కోచింగ్ అందించినట్లు తెలిపారు. వీరితో పాటు మరో 15 మంది విద్యార్థులు రూ.25 లక్షలకుపైగా ఉపకరా వేతనాలు సాధించారని తెలిపారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో మన విద్యార్థులు అమెరికాలో అండర్‌గ్రదాడ్యుయేట్‌ను అభ్యసించి ఒక గ్లోబల్‌గా మారాలని ఆకాంక్షింఆరు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ కృష్ణమోహన్ విద్యార్థులకు పుష్పగుచ్చాలను అందించి అభినందించారు.

## ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు : ఎంపిపి

**ప్రజాశక్తి-కంచికచర్ల:** గ్రామాల్లో అబివృద్ధి పనులకు మండల పరిషత్ నుండి నిధులు ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తున్నట్లు ఎంపిపి షేక్ మలక్ బషీర్ అన్నారు. కంచికచర్ల మండల పరిషత్ నిధులు 13 లక్షల రూపాయల వ్యయంతో స్థానిక వసంత కాలనీలో చేపట్టిన మూడు సిసి రోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కంచికచర్ల గ్రామంలో 3వ సెగ్మెంట్ పరిధిలో సిసి రోడ్డు, డ్రైనేజీ, కల్వర్టుల నిర్మాణానికి ఎంపిటిసి వేమా రోజా రమణి విజ్ఞప్తి మేరకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేమా సురేష్‌బాబు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్, వార్డు సభ్యులు ఉప్పు స్వామి, గ్రంధి ఆదిత్య పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు ప్రారంభం

**ప్రజాశక్తి-తిరువూరు:** రబీ పంటలు సాగు చేయనున్న రైతులకు 2022-23 సీజన్‌కు ఈ-పంట నమోదు చేసుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు వ్యవసాయ మండల అధి కారిణి పి.పద్మా తెలిపారు. మండలం లోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలోని రైతులు తాము వేసిన పంటను నమోదు చేయించు కోవాలని కోరారు. అలాగే రైతు భరోసా సిబ్బంది కూడా ఈ-పంట నమోదుపై రైతులకు అవగాహన కల్పించాలని, రైతు వేసిన పంటను తప్పనిసరిగా ఈ పంట యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

## ఇంధన పొదుపుపై అవగాహన

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా డాక్టర్ యన్‌టిటిపియస్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును స్థానిక డిఎవి పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జియమ్ హెచ్‌ఆర్ యు.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇంధనం పొదుపు ఎలా పొదుపు చేయాలి ఎందుకు చేయాలి పొదుపు చేయవలసిన అవశ్యకత గురించి వివరించారు. ఇంధనం పొదుపు చేయకపోతే భావితరాలకు జరిగే నష్టాలను తెలియజేశారు. భవిష్యత్ తరాల కోసం నీరు గ్యాస్ యల్‌ఇడి బల్బుల వాడకం ఆదా చేయడం ద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు. ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే 2 యూనిట్ల ఉత్పత్తిని, 2 కిలోల బొగ్గును ఆదా చేసినట్లేనని తెలిపారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమన్వయ సంఘ అధ్యక్షులు బి.హరి మాట్లాడుతూ ఇంధనం ఏ విధంగా వృధా అవుతుందో ఎలా పొదుపు చేయాలో తెలిపారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు వ్యాసరచనా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డి.ఇందిర, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రియ పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం

## ఎన్‌ఎస్‌ఎంలో 'మోంట్‌ఫోర్ట్ స్పోర్ట్స్, గేమ్స్' ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్**

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపేలా పోటీలను నిర్వహించాలని, విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను గుర్తించి శిక్షణ అందించాలని విజయవాడ మున్సిపల్ పరిపాలనా విభాగం కమిషనర్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎన్‌ఎస్‌ఎమ్ పబ్లిక్ స్కూల్ 'మోంట్‌ఫోర్ట్ స్పోర్ట్స్, గేమ్స్'ను శనివారం ఆయన ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారుగా 18 పాఠశాలల నుండి 700 మంది విద్యార్థులు పాల్గొనున్నారు. రెవరెండ్ బ్రదర్ షైన్ ఎలక్స్, ప్రవీణ్ కుమార్, రెవరెండ్ బ్రదర్ సంతోష్‌కుమార్, క్రీడాజ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ క్రీడలు, శారీరక దారుఢ్యాన్ని అందించడంతో పాటు మానసిక ఆనందాన్ని, ఉల్లాసాన్ని కలిగించి, ఆరోగ్యకరమైన జీవనానికి దోహద పడతాయన్నారు. ఎలక్స్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసే విధంగా బోధన జరగాలని, విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులకు సమాన అవకాశాలను కల్పించాలని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేలా, స్ఫూర్తినింపేందుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన గీతాలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్. బ్రదర్ మోంట్‌ఫోర్ట్, వైస్ ప్రిన్సిపాల్ రెవరెండ్. బ్రదర్ బాలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తుపాను బాధిత రైతులను ఆదుకోవాలి : టిడిపి

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా)** మాండూస్ తుఫానుతో దెబ్బతిన్న రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని టిడిపి తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, గోపు సత్య నారాయణ అన్నారు. శనివారం మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో గోపు సత్యనారాయణ మాట్లాడుతూ మూడేళ్ళ వర్షాలుండి కూడా రాష్ట్ర రైతాంగం ఏం బాగుపడిందో చెప్పాలన్నారు. వైసీపీ పాలకుల హాయాంలో రైతులుబాగుంటే, రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం 3వస్థానంలో ఎందుకుందని సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వం తక్షణమే తడిచిన, రంగుమారిన ధాన్యాన్నికి నిబంధనలు సడలించి సకాలంలో రైతులకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు.వర్షాలకు దెబ్బతిన్న శనగ, పొగాకు, మిరప, మొక్కజొన్న, మినుము ఇతర వాణిజ్యపంటల వివరాలు సేకరించి, తక్షణమే రైతుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ ఈక్రాప్ తో సంభంధం లేకుండా తక్షణమే ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పి.వి. ఫణి కుమార్, బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోపు సత్య నారాయణ

## నేడు నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

**ప్రజాశక్తి-గన్నవరం :** నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో 18వ తేదీన గన్నవరంలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు చేపట్టినట్లు శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులు ఆయన మాట్లాడుతూ సుమారు 25 కంపెనీల ప్రతినిధులతో ముఖాముఖి ఇంటర్వ్యూలు ఏర్పాటు చేశామన్నారు. గన్నవరం మండలంలోని నిరుద్యోగ యువతీయువకులకు ఆదివారం మధ్యాహ్నం 1.00 గంటలు నుండి గన్నవరం పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాటశాల ఆవరణము నందు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ ధవీకరణ పత్రాలను అందజేయుటకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇదేవిధంగా మిగతా మూడు మండలాల యువతీయువకులకు సైతం తదుపరి రోజులలో ఇంటర్వ్యూ లు నిర్వహించబడునని వివరించారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎంఎల్ఎ

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** రైతు, శ్రామిక, కర్షక,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. శనివారం పెనమకూరు గ్రామంలో నూతనంగా రూ. 40 లక్షలతో నిర్మిస్తున్న పిఎసిఎస్ గోడౌనుకు శంకుస్థాపన చేశారు. తమ గ్రామంలో రైతులకు అవసరమైన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గోడౌను నిర్మించడం తమ గ్రామ రైతులకు ఎంతో మేలు జరుగుతుందని గ్రామ సర్పంచ్ నందేటి గంగాభవాని అన్నారు. జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఎంపిటీసీ మరీదు మధుబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు బోలేం శ్రీనివాసరావు,కార్యదర్శి సత్యనారాయణ, మాజీ ఎంపిపీ కళ్ల వెంకటేశ్వర రెడ్డి, నడకుదురు రాజేంద్ర పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : సింహాద్రి

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అన్ని వర్గాల ప్రజలకి మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆదరించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు. శనివారం అవనిగడ్డ మూడవ సచివాలయం పరిధిలో పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. జగన్మోహన్ రెడ్డి సేవలను దేశం యావత్తు కొనియాడుతుంటే ప్రతిపక్షాలు మాత్రం ఇవేమీ కనపడటం లేదన్నారు. ఈ సందర్భంగా కరకట్ట కింద ఉన్న సంపద సష్టి కేంద్రాన్ని పక్కనే ఉన్న మురుగు కొయ్యను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, ఇన్చార్జి ఎంపీడీవో పి శైలజ కుమారి, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఖండన

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** మచిలీపట్నం చిలకలపూడి ఏపీ మైనార్టీ గురుకుల పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ప్రిన్సిపాల్, ఉద్యోగిని అరెస్ట్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశాయి. ఐద్వా జిల్లా కార్యదర్శి వి. జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి. పవన్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రిన్సిపల్, ఉద్యోగిని రాసలీలలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని అన్నారు. భావితరాలను తీర్చిదిద్దే గౌరవప్రదమైన వృత్తిలో ఉండి విద్యాలయంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం ఉపాధ్యాయ వృత్తికి సిగ్గుచేటన్నారు. విద్యాబుద్ధులు నేర్పించి పిల్లల భవిష్యత్తును బంగారు బాటగా మలచాల్సిన ఉపాధ్యాయుడే ఇలా ప్రవర్తిస్తే తల్లితండ్రులు తమ పిల్లలను బడికి ఎలా పంపిస్తారని ప్రశించారు. ఇప్పటికే సినిమాలు , సీరియళ్ళు, ఫోర్న్ వీడియోలు, అసభ్యకరమైన ఫోటోల వలన విద్యార్థుల జీవితాలు నాశనం కాకుండా చూడాల్సిన ఉపాద్యాయుడు విద్యాసంస్థలో రాసలీలలు జరపడం హేయమైన చర్యని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలు వలన తల్లితండ్రులు ఆందోళనకు గురవుతారన్నారు.పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఉండాలని, కమిటీ వివరాలను నోటీసు బోర్డులో అందరికీ తెలిసేలా ఉండాలని సుప్రీంకోర్టు చెబుతున్న అధికారులు ఎక్కడ కూడా వాటిని అమలు చేయడం లేదన్నారు. కావున దీనిపై అధికారులు స్పందించి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ప్రజాశక్తి-బంటుమిల్లి :** మాండోసు తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని, తడిసిన రంగు మారిన ధాన్యం ను నిభంధలను సడలించి కోనుగోలు చేయాలని అఖిల పక్ష రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి బొల్లా .వెంకన్న రాష్ట్ర ప్రభుత్వం కు విజ్ఞప్తి చేశారు. పంటలు నష్టపోయిన రైతులు అందరికీ తక్షణమే ఇన్సూరెన్స్ చేసి నష్టపరిహారం చెల్లించాలని, రైతులకు ఇబ్బంది లేని విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి, ధాన్యం సొమ్ము ను రైతులకు అందించి, రైతులను ఆదుకోవాలని బొల్లా కోరారు.

# దర్గాను వక్ఫ్‌బోర్డుకివ్వాలనడం తగదు

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** కొంతమంది దురుద్దేశంతో దర్గాకు సంబంధించిన స్థలం, పొలాలు అన్యాక్రాంతం అయ్యాయని, ఇది ఒక మతానికి సంబంధించినదని వక్స్ బోర్డ్‌కు ఇచ్చేయాలని అల్లరి చేస్తున్నారని ఇది మంచిపద్ధతి దర్గా కమిటీ సభ్యులు అన్నారు. శనివారం కరగ్రహారం గ్రామం లోని దర్గాలో విలేకరుల సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ మచిలీపట్నం మండలం పెదకరగ్రహారం గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ బాబా ఫరీద్ మస్తాన్ ఆవులియా దర్గా, షరీఫ్ భక్త బందం ఆధ్వర్యంలో 1969 లో రిజిస్ట్రేషన్ జరిగిందని తెలిపారు. మాజీ ప్రధాని పివీ నరసింహారావు అద్యక్షులుగాను, మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి భార్య సావిత్రమ్మ ఉపాధ్యక్షులుగా మచిలీపట్నం రిజిస్ట్రార్ ఆఫీసు లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. అప్పటి నుండి సంఘం ఆధ్వర్యంలో దర్గా నడుస్తుందని ప్రస్తుతం ఎస్ ఝూన్సీలక్ష్మి అధ్యక్షురాలుగా ఉన్నారని తెలిపారు. కులమతాల కతీతంగా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ కలసి ఇక్కడ వురుసు ఉత్సవాలు జరుపుకుం టున్నారన్నారు. దర్గాకు సంబంధించిన ప్రతి వక్కదానికి లెక్కలు, పత్రాలు వున్నాయని అన్నారు. విధమైన అన్యాయం జరిగినా న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ వైస్ ప్రెసిడెంట్ కె పెదనాగన్న, కె గోపాలరావు, సెక్రెటరీ శొంఠి ఫరీద్, జాయింట్ సెక్రటరీ ఎస్ కె దావూద్, ట్రెజరర్ ఎం శ్రీనివాసరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పత్రాలు చూపుతున్న కమిటీ సభ్యులు

## మాచర్లలో దాడులు ఆటవిక పాలనకు నిదర్శనం

- మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాచర్లలో టిడిపి నాయకులపై కార్యాలయాలపై దాడులు గహ దహనాలు వాహనాల విధ్వంసం ఆటవిక పాలనను కనిపిస్తున్నదని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాలు నోరు నొక్కడమే కాకుండా భయపెట్టి లొంగ తీసుకోవాలని ప్రయత్నాలను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలన్నారు. రాజ్యాంగ హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నారని ప్రైవేట్ ఆస్తులకు రక్షణ లేని పరిస్థితి నెలకొంది అన్నారు. పోలీసు వ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం లేని పరిస్థితుల్లో రాజకీయ పక్షాలన్నీ విభేదాలు పక్కన పెట్టి ప్రజాస్వామ్య పరిరక్షణకు ఐక్య పోరాటాలు చేయాలని బుద్ధ ప్రసాద్ సూచించారు.

అధికారులతో మాట్లాడుతున్న జెసి

## జగనన్న లేఅవుట్ పనుల పరిశీలన

**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్** బందరు మండలం కరగ్రహారం జగనన్న లేఅవుట్ మెరకపనులను జాయింట్ కలెక్టరు డా. అపరాజిత సింగ్ శనివారం పరిశీలించారు. లేఅవుట్‌లో ఎన్ని బ్లాకులో ఎంత మందికి ప్లాట్లు ఇచ్చారు? మెరక చేయుటకు ఎన్ని వాహనాలు కావాలి? ఎన్ని రోజుల సమయం పడుతుంది? తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ మెరక పనులు వేగవంతం చేసి లబ్దిదారులు గహ నిర్మాణాలు మొదలు పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జెసి అధికారులను ఆదేశించారు. అనంతరం బందరు పోర్టు అభివద్ధిలో భాగంగా రోడ్డు రైల్ కనెక్టివిటి కోసం భూసేకరణ పనులను పరిశీలించారు. భూసేకరణ వేగవంతం గావించాలన్నారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్‌డివో ఐ.కిషోర్, డ్వామా పీడీ /హౌసింగ్ పీడీ ఇన్చార్జి జి.వి. సూర్యనారాయణ, పంచాయితీరాజ్ ఎస్‌ఈ ఈరాస్వామి, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డులు అందజేత

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలో సంచార జీవులుగా జీవనం సాగిస్తూ స్థిర నివాసాలు లేని కాలువగట్లపై నివాసముంటున్న కొందరు చెంచుల యానాది సామాజిక వర్గాలకు చెందిన వారికి అవనిగడ్డ లోని హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు, వీఆర్వో బి చాంద్రిలత కషితో ఆధార్ కార్డులు మంజూరు చేయించి శనివారం అందజేశారు. వారికి ఆధార్ కార్డులు మంజూరు చేయించి అందజేయడం పట్ల అధికారులను ప్రజలు అభినందిస్తున్నారు.

ఆధార్ కార్డులు అందజేస్తున్న దృశ్యం

ప్రభుదాసు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పిస్తున్న సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, రమణారావు తదితరులు; కింద ప్రభుదాసు (పాత ఫొటో)

## సిపిఎం నాయకులు ప్రవీణ్‌కు పితృ వియోగం

**ప్రజాశక్తి - విజయవాడ :** సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కమిటీ సభ్యులు టి.ప్రవీణ్‌కు పితృ వియోగం కలిగింది. శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఆయన తండ్రి టి.ప్రభుదాస్ (62) తన ఇంటి వద్ద గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు ప్రవీణ్‌తోపాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. గతంలో ఆటోడ్రైవర్‌గా ఉన్న ఆయన ఆటో వర్కర్స్ యూనియన్‌లో బాధ్యులుగా ఉండేవారు.

**సిపిఎం, ప్రజా సంఘాల నేతల నివాళి**

ప్రభుదాసు భౌతికకాయాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణారావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. ఇంకా సిపిఎం నాయకులు కె.దుర్గారావు. ఎం.సీతారాములు. ఎం.డేవిడ్, చింతల శ్రీనివాస్, డి.విష్ణువర్ధన్, డి.స్టీఫెన్ బాబు, డివైఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి.కష్ణ. ఎం.నాగేశ్వరరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎస్.కె.నిజాముద్దీన్, ఐద్వా సెంట్రల్ సిటీ కార్యదర్శి ఝాన్సీరాణి, నాయకులు ఎస్‌కె.దేవి కుమారి, ఎస్. విజయలక్ష్మి, వంగల కుమారి తదితరులు నివాళు లర్పించారు. ఆదివారం మధ్యాహ్నం 1 గంటకు నున్నలోని అమెరికన్ ఆస్పత్రి సమీపంలోని టీచర్స్ కాలనీ నుండి అంతిమయాత్ర జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

## మూడు రోజుకు చేరిన భవానీల దీక్షల విరమణ

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానంలో భవానీ దీక్షల విరమణ మహోత్సవాలు శనివారానికి మూడో రోజుకు చేరాయి. ఉదయం 3 గంటల నుండి భవానీ మాలాదారులు, ఇతర భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇప్పటివరకు సుమారుగా 61 వేల మంది దుర్గమ్మ దర్శనం చేసుకున్నారు. శనివారం రూ.100, 300, 500 దర్శన టికెట్లు ద్వారా సుమారు 11 లక్షల ఆదాయం వచ్చింది. సుమారు 3 లక్షల లడ్డూలు భక్తులు కొనుగోలు చేసియున్నారు, సుమారు 16 వేల మంది తలనీలాలు సమర్పించారు. సుమారు 24 వేల మంది పైగా అన్నప్రసాదం, ఉచిత ప్రసాదం స్వీకరించారు. రాత్రి 12 గంటల వరకు సుమారు 70 వేల మంది దర్శించుకొని ఉంటారని అంచనా. 3.60 లక్షల లడ్డు ప్రసాదం కొనుగోలు చేయవచ్చని, సుమారు 21 వేల మంది తలనీలాలు సమర్పించవచ్చని, సుమారు 30 వేల మంది పైగా ఉచిత ప్రసాదం స్వీకరించవచ్చని అంచనా వేశారు.

# ప్రిన్సిపాల్ రాసలీలలు

**ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ :** మచిలీపట్నం చిలకలపూడి రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఉర్దూ మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ఆనంద్‌బాబు రాసలీలలు వెలుగులోకి వచ్చాయి. రాత్రి సమయంలో ఓ మహిళతో శంగార చేష్టలు చేస్తూ వీడియోకు చిక్కారు. పాఠశాల బోధనా సిబ్బంది విద్యార్థులతో ఈ వీడియో తీయించినట్లు తెలిసింది. అయితే వీడియో చిత్రీకరించారని తెలుసుకున్న ప్రిన్సిపాల్ ఆ విద్యార్థులను చితబాదినట్లు తెలిసింది. ప్రిన్సిపాల్ కొట్టడంతో భయపడి బంధువుల ఇంటికి చేరుకున్న ఓ విద్యార్థి వీడియోలు బయట పెట్టటంతో ప్రిన్సిపల్ రాసలీలలు వెలుగులోకి వచ్చాయి. విషయం బయటకు పొక్కడంతో డివైఇఓ యు.వి.సుబ్బారావు శాఖపరమైన విచారణ ప్రారంభించారు. వీడియోలు పరిశీలించి, విచారణ పూర్తిచేసి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. చిలకలపూడి పోలీసులు ప్రిన్సిపాల్‌ను, మహిళను స్టేషనుకు తరలించి దర్యాప్తు ప్రారంభించారు.

ప్రిన్సిపాల్‌ను విచారిస్తున్న దృశ్యం

# టిడిపి నేతలపై అక్రమ కేసులు సహించం : బచ్చుల

**ప్రజాశక్తి -విజయవాడ రూరల్ :** మండలంలోని రామవరప్పడులో శనివారం టిడిపి ఆధ్వర్యాన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి, ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థను జగన్, సజ్జల తమ గుప్పిట్లో పెట్టుకుని తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. పోలీసులు వైసిపి కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని అన్నారు. రామవరప్పాడు సెంటర్లో నివాసాల మధ్య మద్యం దుకాణం వద్దని స్థానికంగా మహిళలు, యువకులు ఆందోళన చేపట్టగా, బచ్చుల అర్జునుడు సమాఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొడ్డల చిన్న రామారావు, గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రామవరప్పాడులో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో టిడిపి గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి, ఎంఎల్‌సి బచ్చుల అర్జునుడు ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

## 24న కాకాని వర్ధంతి సభ

**ప్రజాశక్తి - విజయవాడ :** కాకాని వెంకటరత్నం 50వ వర్ధంతి సందర్భంగా ఈనెల 24వ తేదీ సాయంత్రం 3లకు నగరంలోని స్వాతంత్ర్య సమర యోధుల సంఘం భవనంలో "రాజకీయాలంటే' అంశంపై సభ జరుగుతుందని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ చైర్మన్ నాగులపల్లి భాస్కర్ రావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈసభలో జస్టిస్ భవానీప్రసాద్, సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, సిద్ధార్థ, ఎబి ఆనంద్, డాక్టర్ విజయ బక్స్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

**నోటీసు**

**మహారాజశ్రీ గన్నవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No.2/2021**

Between:-

కొండా వెంకట సుబ్బారావు S/o.జగ్గారావు, కొత్తపేట, గన్నవరం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. ...వాది

AND

1.బెజవాడ వెంకట నరేంద్ర

2.బెజవాడ పార్వతి ....ప్రతివాదులు

వాయిదా తేది:20-12-2022

To

ప్రతివాదులు 1 & 2:

**D1:**బెజవాడ వెంకట నరేంద్ర S/o.లేటు నారాయణరావు, టీచరు, రాజీవ్ విద్యా మిషన్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, Govt of A.P కురుమల లొక్యాలిటి, కానుమోలు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా. R/o.D.No.4-249, K.S టాకీస్ రోడ్డు, హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.

**D2:**బెజవాడ పార్వతి, W/o.వెంకట నరేంద్ర, House Wife, R/o.D.No.4-249, K.S టాకీస్ రోడ్డు, హనుమాన్ జంక్షన్, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.

పై దావాలో వాది, మీ ఇరువురు పై దావా ప్రాంశరీ నోట్లు బాకి అనగా ది.20-1-2010 వ తేదీన రూ.1,00,000/-లు, ది.3-2-2018 వ తేదీన రూ.1,50,000/-లు, రెండు నోట్లు బాకిలను రాబట్లుకొనుటకై మీ పై రూ.4,24,700/-లు దావా మొత్తమునకు, దర్మిలా వడ్డీ, ఖర్చులు ఇప్పించులాగున పై నంబరు దావాను దాఖలు చేసియున్నాడు. పై నంబరు దావాలో మీ ఇద్దరికి దావాలో సమన్లు కోర్టు ద్వారాను, రిజిష్టర్డు పోస్టు ద్వారా పై తెలిపిన మీ ఇరువురి అడ్రస్సలకు ఎన్నిసార్లు పంపినను అవి అమలు జరుగక తిరిగివచ్చుచున్నవి. కావున మీ ఇద్దరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై దావా వాయిదా తేది అయినది. 20-12-2022 వ తేదీన ఉదయం 10-30ని॥లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ సంజాయిషీ తెలియపరచుకొనవలసినది, లేని ఎడల మీ పరోక్షమందు పరిష్కరించబడునని ఈ పత్రికా ప్రకటన ద్వారా మీ ఇరువురికి తెలియపరచటమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

గన్నవరం,
11-12-2022.

**D.BADRINADH,
ADVOCATE,
GANNAVARAM,
KRISHNA DT-521101,
A.P, Cell:9440778676.**

**గౌరవనీయులైన మైలవరం జూనియర్ సివిల్, జడ్జి వారి కోర్టు**

**O.S.No.4/2022**

బిట్వీన్:

కందుల రాజ రమేష్ ...వాది

మరియు

నాయుడు వేలాద్రి ....ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీరు కోర్టులో హాజరు అగుటకు వాయిదా ది.3-1-2023 తేదీన వేసి యున్నారు. సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని కోర్టుకు హాజరై ఆక్షేపణలు ఉన్నచో తెలియచేసుకొనవలెను. లేనిచో మీకు పరోక్షమున దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయుటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారంగా)

వాయిదా:3-01-2023
మైలవరం,
18-12-2022.

**పజ్జూరి వెంకట సాంబశివరావు,
వాది తరుపున న్యాయవాది,
మైలవరం, ఎన్.టి.ఆర్ జిల్లా.
సెల్:9949893633.**

**IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM X ADDL. CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD**

**OP. NO. 2483 OF 2018**

Between:
V.RAMPRASAD
...Petitioner/Petitioner
AND
Sumitra agencies Rep by its.
...Respondents/Respondents

1.Sumitra Agencies Rep by J.Sridhar Reddy C/o.Ch.Amar Reddy, Occ: Business,Bheemavaram Village,Vasthsval mandal,Krishna Dist., A.P. ...R1

2.D.Jaya Nayak,S/o. D.Ramachandrudu Nayak,Occ:Driver of Lorry ,R/o.H.No.6-81A, Lakshmin Tanda, Boincheruvu pally,Peapally,Kurnool Dist , A.P. ...R3

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 3-1-2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

K.HANMANDLU, Advocate
# H.No.6-3-354/8/6
Hindi Nagar, Paniagua,
Hyderabad-5000 82

**IN THE COURT OF THE VIII ADDL DISTRICT JUDGE: VIJAYAWADA**

**O.S.No.56 / 2014**

Between:-
Vallabhaneni Madhavi......Plaintiff
And
7. Chakka Radhakrishna Murthy, S/o Late Gajendra Varma, Hindu, aged about 37 Years,Employee, R/o Door No. 41-1/5-115, 1st Lane, Dwaraka Nagar, Krishna Lanka, Vijayawada
8. Chakka Rajasekhara Varma, S/o Late Gajendra Varma, Hindu,aged about 35 Years, Employee, R/o Door No. 41-1/ 5-115, 1st Lane, Dwaraka Nagar,Krishna Lanka,Vijayawada-10
....**Defendants No. 7 & 8**

In the above-mentioned Proceedings, the Hon'ble Court was pleased to order summons to the Defendants Nos. 7 & 8 by way of publication as substitute service. The above matter is stands posted to 28-12-2022. Hence the Defendants No. 7 & 8 are requested to attend before the above-mentioned Hon'ble Court on 28-12-2022 at 10.30 A.M either in person or through their advocates failing which the matter will be decided exparte.

Ch. Manmadha Rao,
Smt.Ch. Nirmalatha,
Ch. Sai Saran, Advocates,
Labbipeta,Vijayawada-10.
Cell.9885443339

Vijayawada,
Dt.16-12-2022.

**IN THE COURT OF HON'BLE XI ADDL CHIEF JUDGE CUM MACT CITY CIVIL COURT AT:HYDERABAD**

O.P.NO.501 OF 2022

BETWEEN:
Dasari Prakash.
...Petitioner
AND
Mancham Durga Rao and Others.
...Respondent

To,
1.. Mancham Durga Rao,S/o.Satyanarayana,Occ:Driver of the Vehicle No.AP.16.TC 3132,R/o. H.No.5-41,Vanukuru ,Krishna Dist A.P. ...R1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 9/1 /2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)

A.PULLA REDDY,
Advocate
O/o:H.No.17-34/2/T-3,
Bhoomi Residency, Srinagar Colony,
Dilsukh Nagar. Hyderabad.

## మొదటి పేజీ తరువాయి

మృతదేహాలను వెలికితీసిన మత్స్యకారులు

### ఐదుకు చేరిన మరణాలు

రూ.20 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని సిపిఎం నాయకులు షేక్ ఖాసీం, సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు డిమాండ్ చేశారు. మృతదేహాలు లభ్యమైన సమాచారాన్ని తెలుసుకుని నది వద్దకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించిన వారితల్లిదండ్రులు రోజూవారి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు గుండిమెడ క్రాంతి కుమార్, తూర్పు సిటీ అధ్యక్షులు ఎన్.శ్యాంబాబు తదితరులు విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మృతదేహాలను సందర్శించారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. బాధితులకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, పక్కా ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

### కార్మికులకు అండగా సిఐటియు

పామర్రు ప్రాంతంలో గల ఆక్వా పరిశ్రమల్లోని కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆందోళనలు నిర్వహించింది. అంగన్‌వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, పాఠశాలల శానిటైజర్ వర్కర్లపైన రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోయాయి. రాజకీయ ఒత్తిళ్లకు గురవుతున్న వారికి అండగా నిలుస్తోంది. స్కీం వర్కర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, పారిశ్రామిక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ ఏడాది సెప్టెంబర్ 20వ తేదీన కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించింది. భవన, ఇతర నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, పెండింగ్ క్లయిమ్‌లు చెల్లించాలని, ఆటోలు, ప్రయివేటు మోటారు ట్రాన్స్‌పోర్టు యజమానులపై జరిమానాలు రద్దు చేయాలని, ముఠా కార్మికులు సమస్యలు పరిష్కరించాలని కార్మికులను ఐక్యం చేసి అనేక ఆందోళన పోరాటాలు నిర్వహించింది.

# సమస్యలపై సమైక్యంగా పోరాడాలి : టిడిపి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవిలోని మండవ సాయి ప్రాంగ ణంలో శనివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదేటి జనార్ధన రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహనతో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు సమైక్యంగా పోరాడాలని అన్నారు. ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించాలని, ప్రజా ప్రతినిధులు హక్కుల కోసం సమైక్యంగా ప్రభుత్వంపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని, తద్వారా హక్కులను పొందాలని సూచించారు. మోపిదేవి మండల పరిషత్ అధ్యక్షులు రావి దుర్గా వాణి మాట్లాడుతూ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పాఠశాలలో రెండు ఉపాధ్యాయ పోస్టులు తొలగిస్తున్నారని, పెదప్రోలు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు తగ్గిస్తున్నారని, తద్వారా విద్యార్థుల విద్యా బోధన అంతంతమాత్రంగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ, పెదప్రోలు గ్రామ సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి రత్నగిరి రావు, మండల టిడిపి యూత్ అధ్యక్షులు వీస్సం శెట్టి రాజా,మండల

పరిషత్ ఉపాధ్యక్షులు కడవకొల్లు సీతారామాంజనేయులు, మోపిదేవి మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతిపాలు

- 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో టిడిపి నేతలు

పెనమలూరులో...

బంటుమిల్లిలో...

ప్రజాశక్తి - పెనమలూరు : వైసీపీ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ళ కాలంలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శనివారం తాడిగడప మున్సిపాలిటీలోని 33వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ పార్టీ నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దోనేపూడి రవికిరణ్, అంగిరేకుల మురళి, షేక్ బుజ్జి, పరుచూరి చైతన్య, దండమూడి సుబ్బారావు, శ్రీ సాయి పాల్గొన్నారు. ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండలంలోని సాతులూరు, మనిమేశ్వరం గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పెడన నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి కాగిత కృష్ణప్రసాద్, సాదర బోయిన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు. కార్య క్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు కూనపు రెడ్డి వీరబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ,గ్రామ పార్టీ అధ్యక్షుడు, వులిశ నాగబాబు, వాణిజ్య విభాగం వక్కల గడ్డ కుమార్,, నియోజక వర్గ నాయకులు సన్నాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు మండల పరిధిలోని ఎలుకపాడులో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు దేవినేని విజయ్ కుమార్, బి శ్రీనివాసరావు, ఆరుమాళ్ల కృష్ణ రెడ్డి, మాయర రమేష్, వేమారెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మోపిదేవి ఎంపీపీ రావి దుర్గావాణి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కడవకొల్లు సీతారామాంజనేయులు పాల్గొన్నారు.

మోపిదేవిలో...

## వీధుల శుభ్రతపై దృష్టి పెట్టాలి : సర్పంచ్

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గ్రామపంచాయతీలో వీధుల శుభ్రతపై కార్మికుల దష్టి పెట్టాలని సర్పంచ్ నిడమర్తి. సౌజన్య. నాగేశ్వరరావు అన్నారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో ఆమె మాట్లాడారు. గన్న వరంలో పరిసరాలను పరి శుభ్రం చేయాలన్నారు. కార్మికులంతా సమర్థవంతంగా పనిచేస్తేనే గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాపూజీ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుడివాడ : కారు, వ్యాన్, మినీ బస్సులలో పనిచేసే కార్మికులకు వినాయక టూర్స్, ట్రావెల్స్ సంస్థ 2023 క్యాలెండర్‌ను అందించడం అభినందనీయమని రవాణాశాఖ అధికారి ఎ.విజయసారథి అన్నారు. శనివారం స్థానిక ఆర్‌టిఓ కార్యాలయంలో వినాయక టూర్స్, ట్రావెల్స్ సంస్థ అధినేత సింగవరపు ప్రభాకర్ క్రిస్టన్, నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన 2023 క్యాలెండర్‌ను అర్‌టివో విజయసారథి, ఏఓ శ్రీనివాసరావులు ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్
స్థానిక హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా శనివారం ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమాన్ జంక్షన్ సి.ఐ.నవీన్ నరసింహ మూర్తి, హనుమాన్ జంక్షన్ ఎస్ఐ పి.శ్రీనివాస్, హైవే సెక్యూరిటీ ఆఫీసర్ సుందర్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఐ నవీన్ నరసింహ మూర్తి ట్రాఫిక్ నిబంధనలు, పాటించాల్సిన నియమాలు విద్యార్థులకు వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.బలరాం డీన్ చిట్టి బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి కొడాలి నాని

## పిల్లల ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ ప్రాంతంలో అధునిక పరికరాలతో నవ్యసాయి పిల్లల ఆసుపత్రి వైద్యం అందుబాటులోకి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని బొమ్మరిల్లు థియేటర్ పక్కన నవ్యసాయి పిల్లల ఆసుపత్రిని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ పాలడుగు వెంకట్రావ్, డాక్టర్ మన్నెం భవానీశంకర్, డాక్టర్ లింగం నాగేంద్రబాబులతో కలసి మాజీ మంత్రి కొడాలి నాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, ఎంవి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవానీలకు సేవ చేయడం అదృష్టం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దోనవల్లి నాగేశ్వరరావు, ప్రమీలారాణి, దోనవల్లి వెంకట శివప్రసాద్, వల్లభనేని సరిత దంపతులు సౌజన్యంతో శనివారం 400 మంది భవాని భక్తులకు టిఫిన్, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణ, సభ్యులు వీసం ప్రసాద్, కనికరం శివప్రసాద్, షేక్ మున్వర్ అహ్మద్, ఆదినారాయణ, దాతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ.. దూర ప్రాంతాల నుంచి వెళుతున్న భవానీ భక్తులకు సేవ చేయడం అదృష్టమని అన్నారు. వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని సభ్యుల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు.

భక్తులకు అన్నదానం చేస్తున్న దశ్యం

# పలుచోట్ల సెమీ క్రిస్మస్ వేడుకలు

గుడివాడలో...

అవనిగడ్డలో...

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక రైల్వే కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే రావి పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు రజనీ, పుర్ణిమ, నాగలక్ష్మీలు క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు బట్టు సత్యానందం, కార్యదర్శి పలి కేశ్వబాబు, మాజీ అధ్యక్షుడు గంటా రమేష్‌మనోహార్, ఎజిపి కె.మురళీ, న్యాయవాదులు పాల్గొన్నారు.అలాగే లైట్ ఆఫ్ క్రైస్ట్ వారియర్స్ మినిస్ట్రీస్ అధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్ చోరగుడి మోహనబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ద్వారా సీతాయలంకలోని కల్వరి కపా ప్రార్థన మందిరంలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పంచాయతీ సర్పంచ్ జి ఉమా పాల్గొన్నారు. పాస్టర్ దేవదానం ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ సందేశం వినిపించారు. ఈ సందర్భంగా చర్చి దైవ సేవకులు రవి ఆధ్వర్యంలో 30 మంది వద్ధులకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె చర్చి పాస్టర్ సిహెచ్ పరిశుద్ధ రావు చల్లపల్లి చర్చి పాస్టర్ జి ఎబినేజర్ విశ్వాసులు సంఘ పెద్దలు పాల్గొన్నారు. ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : మండలంలోని వీరవల్లి గ్రామములో వాణి విద్యానికేతన్లో సెమీ క్రిసమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్, చైర్మన్ నందిగం రవికుమార్, గోటుకుల ప్రసన్న కుమార్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కలలోని నూతన నిసి పెంతుకోస్తు ప్రార్ధనా మందిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సెమిక్రిస్మస్ వేడుకలు నిర్వమించి పేదలకు అన్నదానం, వస్త్రదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డానియల్, షారోన్, స్టీఫెన్ రాజారత్నం, బుజ్జి బాబుతదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య ఆదర్శ పాఠశాలల మూడో జాతీయ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌మీట్‌ను శనివారం ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో కేంద్ర మంత్రి రేణుక సింగ్ సరుత ప్రారంభించారు. పోటీల ప్రారంభం సందర్భంగా ఆయా రాష్ట్రాల సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడే విధంగా ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీలు ఈ నెల 22వ తేదీ వరకు ఆంధ్రా లయోలా కళాశాల, ఎఎన్‌యులో జరుగనున్నాయి.

# ఇక మంచినీరూ ప్రియం...

నీటి మీటర్ల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిపిఎం నాయకులు (ఫైల్)

విజయవాడ నగరంలో నివాసాలకు నీటి మీటర్ల ఏర్పాటుకు నగర పాలక సంస్థ శ్రీకారం చుట్టింది. మంచినీటి సరఫరా పేరుతో ప్రభుత్వం, విజయవాడ నగరపాలక సంస్థ వ్యాపారం చేసేందుకు సిద్ధమవుతున్నాయి. తద్వారా ప్రజలపై నీటి చార్జీల భారం మోపడానికి ఉవ్విళ్లూరుతున్నాయి. అమత్ పథకం పేరుతో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయి నీటి మీటర్లకు శ్రీకారం చుడుతోంది. పౌర సదుపాయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపార సరుకులుగా మార్చేశాయి. మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలను పన్నులు వసూలు చేసే సంస్థలుగా తయారు చేశాయి. ఈ నేపథ్యంలో విజయవాడ నగర పాలక సంస్థ పౌర సదుపాయాలను, స్వచ్ఛమైన మంచినీటి సరఫరాను గాలికి వదిలేసింది. మంచినీటి సరఫరాలో లోపాలు, నీటి కాలుష్యం తదితర సమస్యలపై దష్టి పెట్టడం లేదు. ప్రజకు గత్యంతరంలేక నీటి చార్జీలు చెల్లిస్తూనే, మరోపక్క తాగునీటి కోసం మినరల్ వాటర్‌పై ఆధారపడి వందలాది రూపాయలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది. మంచినీటీ సరఫరాపై ఇంత నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న విఎంసి అధికారులు నీటి మీటర్ల ఏర్పాటులో మాత్రం అత్యుత్సాహం చూపుతున్నారు. నగరంలో ఇంటింటికీ రూ.10 వేలు ఖర్చు పెట్టి మీటర్లు పెట్టడం ద్వారా రూ.100 కోట్ల ఆదాయం గడించడానికి నగరపాలక సంస్థ ప్రయత్నిస్తోంది. గతంలో జెఎన్‌ఎన్యుఆర్‌ఎం పథకంలో భాగంగా నీటి మీటర్లు పెట్టడానికి చేసిన ప్రయత్నాలను వామపక్షాలు, ప్రజలు పోరాడి అడ్డుకున్నారు. మళ్లీ నేడు ప్రజాభిష్టానికి భిన్నంగా నీటి మీటర్లు బిగించడం ద్వారా భారం మోపేందుకు సిద్ధమవుతున్నారు. మంచినీరు పొందటం ప్రజల ప్రాథమిక హక్కు. మంచినీటి సరఫరా ప్రభుత్వాల, స్థానిక సంస్థల కనీస బాధ్యత. అయితే మంచినీటి సరఫరా మొత్తాన్ని బడా కంపెనీలకు కట్టపెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయి. మంచినీటి మీటర్ల వల్ల భారం ఉండదని పాలకులు, అధికారులు చెబుతున్న దానిలో వాస్తవం లేదు. నలుగురు మనుషులున్న కుటుంబం ఇప్పుడున్న రేట్ల ప్రకారం సంవత్సరానికి రూ.7 వేలు నీటి చార్జీలుగా చెల్లించాల్సి వస్తుందన్నారు. ఏటా 7 శాతం చొప్పున ఆటోమేటిక్‌గా చార్జీలు పెరుగుతాయి. గతంలో కుళాయికి నెలకు రు.80లు గా ఉండే నీటి చార్జీలను ఇంటిపన్నుతో ముడి పెట్టారు. దీంతో ఆనాడే నీటిచార్జీలు భారీగా పెరిగాయి. ఏటా 7 శాతం ఆటోమేటిక్ గా పెంచటంవలన అసలు పెంపుదలపై మరో 83 శాతం అదనంగా పెరిగాయి. ఇప్పుడు మీటర్లు పెట్టడంవలన ఈ చార్జీలు రెట్టింపు అవుతాయి. కనీసం ఇంటి యజమానులకు చెప్పకుండా ఏకపక్షంగా అధికారులు నీటి మీటర్లు బిగిస్తున్నారు. ఇప్పటికే విజయవాడ మధురానగర్ పసుపు తోటలో నీటి మీటర్ల బిగింపు ప్రారంభమైంది. దశలవారీగా విజయవాడ నగరం మొత్తం, ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాల్లో నీటి మీటర్ల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. మరీ ముఖ్యంగా కష్ణానది తీరారనే ఉన్న విజయవాడలో ఇళ్లకు నీటి మీటర్ల పేరుతో వ్యాపారానికి శ్రీకారం చుట్టడం శోచనీయం. 24 గంటలూ మంచినీరు ఇవ్వడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ఆ పేరుతోనే వ్యాపారం చేయడం సరికాదు. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగించి భారం ఉండదని మోసం చేస్తున్న ప్రభుత్వాలే, నీటి మీటర్ల విషయంలోనూ కపట నాటకం ఆడుతున్నాయి. వంట గ్యాస్‌కు రేట్లు పెంచి సబ్సిడీ అందించి, ఆ తదుపరి సబ్సిడీ మొత్తాన్ని రద్దు చేసిన ప్రభుత్వాలను నమ్మటానికి వీల్లేదు. 73 ,74 రాజ్యాంగ సవరణ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి మీటర్లు పెట్టాలని స్థానిక సంస్థలకు ఆదేశాలు ఇవ్వడమే రాజ్యాంగ విరుద్ధం. అందుకే ప్రజలంతా ఈ కుట్రలను గమనించి ఆదిలోనే తిప్పి కొట్టాలి, నీటి మీటర్లను అడ్డుకోవాలి. నీటి మీటర్లపై ప్రజా ప్రతినిధులు ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రజలపై భారాలకు బాధ్యత వహించాలి. ఇప్పటికే వీటికి వ్యతిరేకంగా విజయవాడలో ఉద్యమం ప్రారంభమైంది. పసుపుతోటలో ప్రజలు ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. సిపిఎం నేతలు నగరవ్యాప్తంగా పర్యటిస్తూ నీటి మీటర్లను ప్రజలు ఎందుకు వ్యతిరేకించాలో అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యవంతులను చేస్తున్నారు. నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈనేపథ్యంలో ప్రజా, పౌర సంఘాలు, ప్రజలు కూడా నీటి మీటర్లను ఎదుర్కోవడానికి సిద్ధం కావాలి. లేకపోతే మంచినీరు మరింత ప్రియం కాకతప్పదు.

- డెస్క్

# సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

## సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

**ప్రజాశక్తి-విజయవాడ:** సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎన్‌టిఆర్ జిల్లా 11వ మహాసభ పిలుపునిచ్చినట్లు నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక బాలోత్సవ్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఈ నెల 15, 16 తేదీలలో విజయవాడలో జరిగిన జిల్లా మహాసభ నిర్ణయాలను వివరించారు. ఈ మహాసభలో నూతన కమిటీతో పాటు వివిధ రంగాల ఉద్యోగ, కార్మికులు ఎదుర్కొంటున్న 34 సమస్యలపై తీర్మానం చేసినట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలోని విజయవాడ నగరం, నాలుగు మునిసిపాలిటీలు, 14 మండలాల నుంచి వివిధ రంగాలకు చెందిన నాయకులు ప్రతినిధులుగా పాల్గొని ఉద్యమాన్ని సమీక్షించి భవిష్యత్ కార్యాచరణకు పలు సూచనలు చేశారన్నారు. ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి సమరశీల ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని మహాసభ పిలుపునిచ్చిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న నెలల తరబడి జీతాలు, అంగన్‌వాడీలకు బిల్లుల బకాయిలపై పోరాడాలని మహాసభ నిర్ణయించిందన్నారు. అలాగే హాకర్స్‌కు గుర్తింపుకార్డులు, ఉపాధి భద్రత సమస్యలు ఉన్నాయన్నారు. సుమారు 15 వేల సిఎన్‌జి ఆటోలు ఉన్నా సరిపడా గ్యాస్ స్టేషన్లు లేక అనేక అవస్థలు పడాల్సి వస్తోందని అన్నారు. రైల్వే కాంట్రాక్ట్ కార్మికులపై కాంట్రాక్టర్ల వేధింపులు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ముఠా రంగంలో సాంప్రదాయాలకు భిన్నంగా యాజమాన్యాలు, ట్రాన్స్‌పోర్టు కంపెనీలు వ్యవహరిస్తూ ఉపాధిని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. పోలీసుల, కార్మికశాఖ అధికారులు సైతం యాజమాన్యాలకుఅనుకూలంగా ఆదేశాలిస్తున్నారన్నారు. ఆటో కార్మికులపై పోలీసు, ఆర్టీఎ అధికారుల కేసులు, జరిమానాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణ కోసం, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం, లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసిందన్నారు. పరిశ్రమల్లోరక్షణ సదుపాయాలు కల్పించాలని, ఇపిఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలని, మునిసిపల్ కార్మికులకు పూర్తి రోజు వారాంతపు సెలవు కోసం ఆందోళనలు చేయాలని మహాసభ పిలుపునిచ్చిందన్నారు. ఇఎస్‌ఐ గుణదల హాస్పిటల్ శిధిలావస్థకు చేరుకొని మందులు, చికిత్సలు సక్రమంగా రోగులకు అందడం లేదన్నారు. విజయవాడలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. స్కీమ్ వర్కర్లపై పని భారం తగ్గించాలని, రాజకీయ జోక్యం వేధింపులు ఆపాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం.సీతారాములు, కె దుర్గారావు, కార్యదర్శులు ఎ కమల, ఐవి నారాయణ, ఎన్ కోటబాబు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాశక్తి-విజయవాడ:** వార్డు వాలంటీర్ల ఎంపిక కోసం నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు నగరకమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...విజయవాడ నగర పరిధిలో 95 మంది వార్డు వాలెంటర్లను భర్తీ చేయాల్సి ఉందన్నారు. వీరిని భర్తీ చేయడానికి అర్హులయిన వారి వద్ద నుంచి దరఖాస్తులను కోరుతున్నామన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, ఈ నెల 16 నాటికి 18-35 సంవత్సరాలలోపు వయస్సు కల్గి ఉండి, నగర పరిధిలో నివాసం ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి స్థాయి విద్యార్హతలు, ఇతర ధృవీకరణ పత్రాలను దరఖాస్తుతో జతపరచాలన్నారు. ఈ నెల 24 లోపు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఇతర వివరాల కోసం 8185933187 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు

**ప్రజాశక్తి-విజయవాడ:** ఆదివారం సెలవు అయినప్పటికీ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యదా విధిగా పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ విజయవాడ పరేషన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎం శివప్రసాదరెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ..జిల్లాలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు ఆదివారం నాడు కూడా పని చేస్తాయని అన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించే వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఇ కోరారు.

## ప్రజల సహకారంతోనే పరిసరాల పరిశుభ్రత సాధ్యం

**ప్రజాశక్తి-విజయవాడ:** విజయవాడ నగరాన్ని పరిశుభ్ర నగరంగా ఉంచడానికి నగర ప్రజల సహకారం ఎంతో అవసరమని సర్కిల్-1 జోనల్ కమిషనర్ కెటి సుధాకర్ అన్నారు. వన్‌టౌన్‌లోని యండూరి రామలింగేశ్వరరావు హైస్కూల్‌లో స్వచ్ఛ భారత్, క్లాప్ (క్లీన్ ఆంధ్రప్రదేశ్)పై అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, శానిటేషన్ మెరుగుదల తదతర అంశాల్లో ప్రజల్లో అవగాహన కల్పించడానికి సిడిఎంఎ పిలుపు మేరకు నగరంలో వారం పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగానే చివరి రోజు (ఆదివారం) పంజాసెంటర్‌లో వందలాది మంది విద్యార్థులతో ర్యాలీ, మానవహారం, సదస్సు

ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఒహెచ్ డాక్టర్ పి రత్నావళి, శానిటరీ సూపర్ వైజర్స్ (ఎస్‌ఎస్‌లు) ఆర్ ఓబేశ్వరరావు, శివరామ్ ప్రసాద్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.